శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మిచౌంగ్ తుఫాన్ విపత్తు నిర్వహణకు వాలంటీర్లు సిద్దంగా ఉండాలి

**కావలి రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త** కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ సూచనల మేరకు మిచౌంగ్ తుఫాన్ విపత్తు నష్ట నివారణకు రెడ్‌క్రాస్ భవనంలో సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ తెలిపారు. విపత్తు నిర్వహణలో శిక్షణ పొందిన వాలంటీర్లు తమకు అందుబాటులో వుండాలని తెలిపారు. రెడ్‌క్రాస్ సభ్యులు తమ నివాస, పరిసర ప్రాంతాల పరిస్థితులను ఎప్పటికప్పుడు రెడ్‌క్రాస్ సహాయ కేంద్రానికి తెలియజేయాలని కోరారు. అత్యవసర పరిస్థితి సంభవిస్తే బాధితులు ఏ సమయంలోనైనా తమను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రమాద పరిస్థితులలో 9849850498(రవిప్రకాష్), 8555979474(రాజశేఖర్), 9553717721(లక్ష్మీనంద), 9515169246 (ప్రణీత్), 7382618634(నయీమ్) నంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

## మత్స్యకారులు వేటకు వెళ్లరాదు



**తోటపల్లిగూడూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండల తీర ప్రాంత గ్రామాలలో భాగంగా తహశీల్దార్ లావణ్య కోడూరు బీచ్ ప్రాంతాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మీ చాంగ్ తుఫాన్ 3,4వ తేదీల్లో తీవ్రతను దృష్టిలో పెట్టుకొని మత్స్యకారులకు హెచ్చరికలు జారీ చేశారు. మత్స్యకారులు వేట నిమిత్తం సముద్రంలోకి వెళ్ళరాదని, ఇప్పటికే వెళ్లినవారు వెంటనే తిరిగి రావాలని కోరారు. మత్స్యకారులకు సంబంధించిన వలలు బోట్లు సంరక్షించుకోవాలని సూచించారు. అవసరమైతేనే ఇళ్ల నుంచి బయటకు రావాలని కోరారు. సముద్రంలో దిగి స్నానాలు చేస్తున్న సందర్శకులకు సముద్రంలోకి వెళ్లకుండా సూచనలు చేశారు. ఈ సందర్భంగా కోడూరు బాలికలగురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మతో అవసర పరిస్థితులలో షెల్టర్ అవసరాన్ని ఆమెకు గుర్తు చేశారు. తహశీల్దార్‌తో పాటు కోడూరు బిట్-1 వీఆర్వో రాజేష్, కోడూర్ బీట్-2 వీఆర్వో లక్ష్మయ్య, మెరైన్ కోస్ట్‌గార్డ్ కార్తీక్, స్థానిక మత్స్యకారులు ఉన్నారు.

## ఓటర్ల జాబితాలను తప్పులు లేకుండా సవరించాలి



**కావలి రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త** ఓటర్ల జాబితాలపై ఎటువంటి ఫిర్యాదులు లేకుండా రాజకీయాలకు అతీతంగా పటిష్టంగా సవరించాలని రాష్ట్ర ఓటరు జాబితా పరిశీలకులు పోలా భాస్కర్ ఆదేశించారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు పాఠశాలలో ఏర్పాటు చేసిన 2024 సంవత్సర ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ ప్రత్యేక శిబిరాన్ని శనివారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎక్కడి నుండి కూడా ఎటువంటి విమర్శలు రాకుండా ఓటర్ల జాబితాను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కావలి ఆర్డీవో శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దార్ మాధవరెడ్డి, బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## జిల్లాలో సోమవారం జగనన్నకు చెబుదాం రద్దు

**నెల్లూరు అర్బన్, డిసెంబర్2, ప్రభాతవార్త** తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున సోమవారం జిల్లాలో జరగవలసిన జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని, అర్జీ దారులు మండల కేంద్రాలకు రావద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నయనానందకరంగా కార్తీకమాస లక్షదీపోత్సవం





**నెల్లూరు, డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య** వైకాపా జిల్లా అధ్యక్షులు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న కార్తీకమాస లక్షదీపోత్సవ వేడుకలను శనివారం రాత్రి రెండవరోజు నయనానందకరంగా సాగాయి. ఈ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, కార్పోరేషన్ కమిషనర్ వికాస్ మర్మట్ విజయాడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి లు పాల్గొని ముక్కంటునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అఖంఢజ్యోతిని వెలిగించి తరించారు. అనంతరం శ్రీ హంపి విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానాధీశులు శ్రీ మత పరమహంస పరివ్రాజకాచార్య జగద్గురు శంకరాచార్య శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారు భక్తులకు అనుగ్రహ సంభాషణ గావించారు. అనంతరం అశేష భక్తజనుల మధ్య కార్కీత దీపాల వెలుగుల్లో శ్రీ కృష్ణ భగవాన్‌కు నవనీత సేవ గావించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ దృష్ట్యా కావలి పట్టణంలోని డివైడర్లపై వున్న ఫ్లెక్సీలను తొలగించాలి



**కావలి, డిసెంబరు 2 ప్రభాతవార్త** ముంచుకొస్తున్న మి చౌంగ్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా నెల్లూరు-కావలి ప్రాం తంపై వుంటుందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యం లో కావలి పట్టణంలో డివైడర్లపై వున్న ఫ్లెక్సీలను ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే తొలగించాలని కావలి ఆర్డీవో శీనానా యక్‌ను, మున్సి పల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్‌లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ కోరారు. ప్రజల ప్రాణాలను, వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో వుంచుకొని ఫ్లెక్సీలను, హోర్డింగ్‌లను కావలి పట్టణంలో తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం ఎక్కువగా నెల్లూరు జిల్లా వుంటుంది కాబట్టి కావలి నియోజకవర్గ ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేయాలని కోరారు. కావలి నియోజకవర్గానికి తూర్పు ప్రాంతమైన మత్స్యకార గ్రామాలను అప్రమత్తం చేసి తుఫాన్ ప్రభావంపై అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు.

# అవినీతికి కేరాఫ్ సోమిరెడ్డి



**ముత్తుకూరు, డిశంబర్2, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గాన్ని అడ్డుపెట్టుకుని అవినీతి సంపాదనకు పాల్పడుతున్నాడని వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పంటపాలెం గ్రామపంచాయతీలో 3కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పాటుపడుతుందని ఆయన అన్నారు. సోమిరెడ్డి సైదాపురం మండలంలో అవినీతి జరుగుతుందని అక్కడ ఉన్న సంపదను అంతా వైసీపీ నాయకులు కొల్లగొడుతున్నారని చలో సైదాపురం అనే ఉద్యమాన్ని ముందుకు తీసుకుని పోతానని చెప్పి 24గంటల్లో మౌనంగా వ్యవహరించడం ఆంతర్యం ఏమిటని ఘాటుగా ప్రశ్నించారు. ముడుపులు తీసుకుంటూ మాపై, మా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సోమిరెడ్డికి ఆనవాయితీగా మారిందన్నారు. నియోజకవర్గంలో ఆయన చెప్పినట్లుగా 25వేల ఓట్లు వస్తాయో లేదో ఆయన మనసాక్షికే వదిలేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా అభివృద్ధి సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. వరుణదేవుణి సహాయంతో జిల్లాలో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయని రైతులకు సాగునీరు పుష్కలంగా లభిస్తుందని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని నిలబెట్టుకుంటూ అన్ని వర్గాల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారిన మంత్రి చెప్పారు. పంటపాలెం పంచాయతీలో 6.78కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేశామని, 3కోట్లతో అభివృద్ధి పనులు పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించామని మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఒక పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధికి పెద్దపీట వేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మంత్రి అన్నారు. తొలుత కోడేలమిట్ట సంఘంలోని స్థానిక సర్పంచ్ ఆలపాక సీనయ్యతో కలిసి ప్రారంభించారు, అనంతరం ఉపసర్పంచ్ బ్రహ్మానందం, ఎంపిటీసీ సభ్యులు విజయకుమార్‌ను, నాయకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీగండవరం సుగుణ, జడ్పిటిసి సభ్యులు బందెల వెంకట సుబ్బయ్య, కోఆప్షన్ సభ్యులు జమీల్, సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, స్థానిక నాయకులు మారు సుధాకర్‌రెడ్డి, మాదినేని ప్రభాకర్‌నాయుడు, దిలీప్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తం

### సోమవారం విద్యాసంస్థలకు సెలవు



**నెల్లూరు అర్బన్, డిసెంబర్2, ప్రభాతవార్త** ఈ నెల 3,4వ తేదీల్లో భారత వాతావరణ శాఖ తుఫాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. ఐఎమ్‌డి రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని ఎస్‌ఆర్‌శంకరన్ హాల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు తుఫాను ప్రభావం జిల్లాలో ఉంటుందని, 3వ తేదీ మధ్యాహ్నం నుండి వర్షంతో పాటు గాలి కూడా వీసే అవకాశం ఉందని, 4వ తేదీ సోమవారం భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎమ్‌డి ఎలర్ట్ తెలిపారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టేలా రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పౌరసరఫరాలు, తదితర లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కలెక్టరేట్లో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1077కాల్ సెంటర్ 24గంటలు పనిచేసేలా సిబ్బందిని నియమించడం జరిగిందని, అలాగే క్షేత్రస్థాయిలో తుఫాను ఎదుర్కొనేందుకు అన్ని శాఖల సిబ్బందిని సమాయుత్తం చేయడంతోపాటు డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ప్రజలకు అసవరమైన తాగునీరు చర్యలు లేకుండా ఆర్ డబ్ల్యూఎస్ ట్యాంకులను నింపేలా అధికారులను ఆదేశించారు. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనరేటర్లు, డీజిల్‌ను అవసరం మరకు సిద్ధంగా ఉంచుకున్నట్లు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. 3రోజులలో అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకూడదని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** జిల్లాలో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో పాటు మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రజలకు 24/7 అందుబాటులో ఉండేలా ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వర్షం కురవనున్న నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రజలకు అన్ని విధాల సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని, ముమ్మరంగా విజిబుల్ పోలీసింగన చేయాలని ఆదేశించారు. పోలీసు అధికారులు తీర ప్రాంత గ్రామాలలో పర్యటిస్తూ, పరిస్థితులను ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారుల సమన్వయం చేసుకుంటూ ప్రజల సహాయార్థం, సహాయక చర్యల కోసం పోలీసు సిబ్బంది అందరూ కూడా 24/7 అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. వాగులు, వంకలు, చెరువులు, జలాశయాలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రతమత్తం చేస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలింపు, నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గాలుల కారణంగా ప్రజలకు, ప్రజా రవాణా వ్యవస్థకు ఇబ్బంది కలగకుండా చూడాలని, రోడ్లపై విరిగిన చెట్లను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో సహాయక చర్యల కొరకు పోలీసు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని, తీర ప్రాంత మండలాల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. అదే విధంగా ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తుఫాను కారణంగా ఏమైనా ఘటనలు తలెత్తినా, అత్యవసర పరిస్థితి వచ్చినా, సమస్యలకు గురైనా ప్రజలు వెంటనే డయల్ 100 లేదా ప్రత్యేక పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 9392903413కు సమాచారం తెలిపితే సహాయక చర్యలు చేయడానికి నెల్లూరు జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ఓటర్ వెరిఫికేషన్ చేయకూడదని చట్టంలో లేదు



**నెల్లూరు డిసెంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** ఓటర్ వెరిఫికేషన్ చేయకూడదని చట్టంలో లేదని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు పేర్కొన్నారు. శనివారం నగరంలోని 42వ డివిజనులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మన్సూర్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ నారాయణ వైసీపీ చేస్తున్న ఆకృత్యాలను వివరిస్తూ, టీడీపీ అభివృద్ధిని స్థానికులకు వివరిస్తూ నారాయణ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో వరదలు వచ్చినప్పుడు నగరంలో నాలుగు రోజులు ఉండి అన్నీ సహాక చర్యలు చేపట్టామని గుర్తుచేశారు. ఆ సమయంలో మన్సూర్‌నగర్ ముంపుకు గురైతే అప్పుడు తాము దగ్గర ఉండి సహాయక చర్యలు అందించామన్నారు. అలాగే స్వర్ణచెరువు, బారాషాహిద్ దర్గాని అందంగా తీర్చిదిద్దామన్నారు. వాటితోపాటు ఇరుకళల పరమేశ్వరి దేవాలయం, నెక్లెస్ రోడ్డుల ఘాట్లను నిర్మించామని వివరించారు. మరలా టీడీపీ అధికారంలోకి వస్తానే సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నగరంలో ఒక్క దొంగ ఓటు కూడా చూడాలని అధికారులకి ఆయన విజ్ఞప్తి చేశాడు. అలా జరగాలంటే ఓటర్ వెరిఫికేషన్ తప్పకజరగాలన్నారు. వైసీపీ నాయకులు చెప్పారని, మాపార్టీ నాయకులు, కార్యకర్తలని ఇబ్బంది పెట్టకండంటూ సీఐ, డిఎస్పీలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ కరిముల్లా, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనూరాధ, జాఫక్‌షరీఫ్, నన్నే సాహెబ్, ధర్మవరం గణేష్‌కుమార్, మున్నా, రమిజ కైఫ్, రఫీ, నౌషాద్, జాఫర్, జవీద్, మజహార్, అమీన్, జియా, ముజాహీద్, అన్వర్, వేము అమ్మణ్ణి, కోట ధనలక్ష్మి, జనసేన నాయకులు కాంతర్, రఫీ, నాని తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 7 విద్యుత్ కంట్రోల్ రూమ్స్



**నెల్లూరు డిసెంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** మిచాంగ్ తుఫాను హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష్ ఆదేశాలతో జిల్లాలో 7విద్యుత్ డివిజన్‌లలో 7 కంట్రోల్ రూమ్స్‌ని ఏర్పాటు చేసినట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ వి విజయన్ పేర్కొన్నారు. శనివారం విద్యుత్‌భవన్‌లో విజయన్ విలేఖరులతో మాట్లాడుతూ 7 కంట్రోల్ రూమ్స్‌లో, ఏడుగుర నోడల్ అధికారులను నియమించామన్నారు. ఇవి 24గంటలు పనిచేస్తామని వివరించారు. ప్రతి కంట్రోల్ రూమ్‌లో ఇద్దరు జూనియర్ ఇంజనీర్లు ఉంటారని వెల్లడించారు. నోడల్ అధికారులు వారికి నిర్దేశించిన హెడ్‌క్వార్టర్స్ లో ఉండి మిచాంగ్ తుఫాన్ హెచ్చరికలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ విద్యుత్ సరఫరాను పర్యవేక్షిస్తూ ఉంటారని తెలిపారు. నాయుడుపేట డివిజను కంట్రోల్ రూమ్ అధికారి కె రాఘవేంద్ర ఫోను నంబర్ 7382623178, గూడూరు విడిజను అధికారి పి సుధాకర్ నంబర్ 7901036852, నెల్లూరు రూరల్ డివిజన్ అధికారి బద్దెపూడి జగదీష్ నంబర్ 8919987020, నెల్లూరు టౌన్ డివిజన్ అధికారి శేషాద్రి నంబర్ 9440817470, కోవూరు డివిజన్ అధికారి 9440817471, కావలి డివిజన్ అధికారి నంబర్ 7901056437, ఆత్మకూరు డివిజన్ అధికారి బి జనార్ధన్ నంబర్ 7901056806 నియమించినట్లు విజయన్ చెప్పారు. భారీవర్షాల కారణంగా రైతులకు సంబంధించిన కరంటు మోటార్లను నీటిలో ఉండడం, స్టార్టర్స్, మోటార్లపై డబ్బాలు తడిసుంటాయని, వాటిని ముట్టుకునే ముందు తడిలేకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో సైతం తడి స్విచ్‌బోర్డులను ముట్టుకునే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే మీ లైన్‌మెన్, ఏఈ, కంట్రోల్ రూమ్‌లకి ఫోన్‌చేసి తెలపాలని కోరారు.

## తుపాన్ ప్రభావం వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సీతారామపురం డిసెంబర్ 2 ప్రభాతవార్త** మిచాంగ్ తుపాన్ హెచ్చరికల పట్ల అధికారులు, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని తహసిల్దారు ఎం.వికె సుధాకర్‌రావు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శని వారం స్దానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్దాయి అధికారులు, మండల గ్రామ స్దాయి అధికా రులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు తహసిల్దారు కార్యాల యంలో రాత్రి పగలు సిబ్బంది అందుబాటులో ఉంటారని తుఫాన్ ప్రభావ బాధితులు టోల్ ఫ్రీనెంబర్‌కు సమాచారం అందిస్తే ప్రభుత్వం సహాయక చర్యలు చేపడు తుందని అన్నారు. బంగాళాఖాతంలో ఉపవితల ఆవర్తనం ఏర్పడిన తుఫాన్ ప్రభావం ఈనెల 5 వరకు జిల్లా పై చూపుతుందని దాని వల్ల మండలంలో చలి, ఈదురుగాలులు వీచే ప్రమాదం ఉందని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. కావున మం దల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అధికారులందరు ప్రజ లకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఎటువంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ మస్తాన్ వలి, ఈఒపిఆర్‌డి భార్గవి, వైద్యాధికారిణి స్వప్న, డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యూ సుధాకర్‌రావు, పాల్గొన్నారు.

## అధికారులందరూ అందుబాటులో ఉండాలి



**వరికుంటపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** : మిచింగ్ తుఫాన్ ప్రభావం జిల్లా ఉంటుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులు మండల కేంద్రంలోనే అందుబాటులో ఉండాలనీ తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున అన్నారు. స్దానిక తహశీల్ధార్ కార్యాలయంలో మండల స్దాయి అధికారులతో తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున కో ఆర్డినేషన్ మీటింగ్ ను నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫాన్ గా మారి నెల్లూరు వద్ద తీరం దాటే అవకాశం ఉందని ఈ ప్రభావం వరికుంటపాడు మండలంపై ఉంటుందని కాబట్టి అన్నిశాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను అప్రమత్తం చేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇరిగేషన్ శాఖ వారు మండలంలోని అన్ని చెరువులను పరిశీలించి, ఎక్కడైన కట్టలు తేగే అవకాశం ఉన్న చెరువుల వద్ద మరమ్మత్తులకు తీసుకొవాల్సిన సత్వర చర్యలకు తగిన ఏర్పాట్లు చేసుకొవాలన్నారు. వాగులు వంకలు పొంగిపొర్లే అవకాశం ఉంది కాబట్టి ఆ వాగుల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న సమయంలో ఆ మార్గం కుండా ప్రయాణాలు జరుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. అలాగే తహశీల్ధార్ కార్యాయంలో ఓ కంట్రోల్‌రూమ్ ను, ఎంపిడిఓ కార్యాలయంలో ఓ కంట్రోల్‌రూమ్ ను ఏర్పాటు చేసి తుఫాన్ ప్రభావాన్ని తట్టుకునేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటి తహశీల్ధార్ నర్సా రెడ్డి, మండల వ్యవసాయాధికారి రవికుమార్, ఎఈ పిఆర్ నందకిషోర్, ఎంపిడిఓ కార్యాలయ సినియర్ అసిస్టెంట్ సీతారామాంజనేయులు, సిహెచ్‌వో రాజశేఖర్‌రాజు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ దరఖాస్తులు స్వీకరించండి



**వరికుంటపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త :** ప్రత్యేక క్యాం పుల్లో భాగంగా బిఎల్‌వోలు పోలింగ్ కేంద్రాల వద్ద అందు బాటులో ఉండి దరఖాస్తులను స్వీకరించాలని తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్లకు ప్రత్యేక క్యాంపుల్లో భాగంగా గనేశ్వరపురం, తూర్పు రొంపిదొడ్ల, దక్కనూరు, తిమ్మారెడ్డి పల్లి, వేంపాడు గ్రామాల్లోని పోలింగ్ బూత్‌లను తహశీల్ధార్ నేలపాటి మల్లికార్జున పరిశీలించి ఓటర్లకు, బిఎల్‌వోలకు తగిన సలహాలు అందించారు. బిఎల్‌వోలు పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉండి ఓటర్లకు జాబితాను చూపి వారి నుండి మార్పులు, చేర్పులకు సంబందించి దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్ లో నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమములో బిఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

## రవి సేవలు ప్రశంసనీయం



**బిట్రగుంట, డిసెంబరు 2 ప్రభాతవార్త** బాలకృష్ణ అభిమాన సంఘం గౌరవాధ్యక్షులు వై.రవి అభిమాన సం ఘాలకు చేస్తున్న కృషి ఎంతైనా అభినంద నీయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ చెప్పారు. బోగో లు మండలం కొండబిట్రగుంటలో శనివారం ఎన్టీఆర్, బాలకృష్ణ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువగళం సోలార్ లైట్‌ని లాంచ్ చేసిన అనంతరం శివలింగాన్ని మోసి ప్రత్యేక పూజలు నిర్వహించి వనభోజన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు కొండబిట్రగుంటలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ స్వామి వారిని ఆయన దర్శనం చేసుకొని శివలింగాన్ని కోనేటిలో నిమజ్జనం చేశారు. అనంతరం నారాయణ మాట్లాడారు. బాలకృష్ణ అభిమాన సంఘం భవిష్యత్‌లో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గురించి మాట్లాడుతూ బాలకృష్ణకు కోటంరెడ్డి ప్రా ణంతో సమానమన్నారు. కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ అభిమాని వై.రవి చేపట్టిన వన భోజనాలలో తాను పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడు ముందుంటానని ఈ జన్మకి నా జీవితం బాలకృష్ణకి అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు ఎస్.కె. కరీముల్లా, నెల్లూరు, కావలి నియోజకవర్గాల టిడిపి నేతలు, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## తుఫాన్‌ను ఎదుర్కొనేందుకు అన్ని రకాల చర్యలు



**వింజమూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** :బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం వలన రాబోయే రెండుమూడు రోజుల్లో భారీ వర్షాల ప్రభావంతో తుఫా న్‌ను ఎదుర్కొనేందుకు మండల స్థాయి లోని అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశా మని తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఓ రాజేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఏ ర్పాటు చేసిన మండల స్థాయి అధి కారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మి చాంగ్ ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ తెలియజేయడంతో జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు అన్ని రకాల చర్యలు చేపట్టామ న్నారు. తుఫాన్ తీవ్రతను బట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి పరిస్థితుల్లో కూడా పొలాలకు వెళ్ళినవారు కూడా ఇళ్ళకు చేరుకొని ఇళ్ళలోనే ఉండాలన్నారు. పూరిగుడిసెల్లో ఉండేవారు కూడా సురక్షిత ఇళ్ళల్లోకి వెళ్ళాలన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా అవసరమయితే బియ్యం, నిత్యావసర సరుకులు ఎఫ్‌సిఐ గోడౌన్‌లో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం కలుగకుండా ఉండేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నుండిన వారు ఓటు నమోదు చేసుకోవాలి



సంగం డిసెంబర్ 2 ప్రభాతవార్త 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పకుండా నూతన ఓ టు హక్కును నమోదు చేయించు కోవాలని తహసిల్దారు నాగరాజు సూచించారు. సంగం హైస్కూల్‌లో బిఎల్‌ఒలు నిర్వహించిన స్పెషల్ క్యాంపును ఆయన సందర్శించారు. బిఎల్‌ఒల నుండి క్లైయిమ్‌ల వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు చాలా విలువైనదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటునమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఆయన వెంటడిప్యూటితహసిల్దారు ప్రవీణ్‌కుమార్, రెవిన్యూసిబ్బంది ఉన్నారు.

## వాయుగుండంతో కావలి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కావలి రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలని పసుపులేటి సుధాకర్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ తెలిపారు. మరి ముఖ్యంగా కావలి నియోజకవర్గ సముద్ర తీర ప్రాంత గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా వుండాలని కోరారు. భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ముందుగానే ప్రభుత్వ యంత్రాంగం గుర్తించి వెంటనే వారికి పునరావాసం కల్పించాలని తెలిపారు. తుఫాన్ కారణంగా నియోజకవర్గంలోని పసుపులేటి కార్యకర్తలు లోతట్టు ప్రాంతాల ప్రజలకు అందుబాటులో వుండాలని కోరారు.

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి



**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** జిల్లాపై తుఫాన్ ప్రభావం కారణంగా బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ" మిచాంగ్‌సైక్లోన్ " ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున డిసెంబర్ 5 వ తేది వరకు ప్రతిరోజు ప్రతి సచివాలయం పరిధిలో కరెంటు, పారిశుద్యం ,త్రాగునీరు ఎటువంటి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, సచివాలయం సెక్రటరీలకు, సిబ్బందికి సూచించారు. నగర పాలక పంచాయితీలోని పది సచివాలయాల పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కంట్రోల్ రూం ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోఉండాలనిచెప్పారు. సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది ఉన్నారు.

## రైతులు తుఫాన్‌పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వింజమూరు, డిసెంబర్2, ప్రభాతవార్త** : ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వలన రానున్న రెండుమూడురోజుల్లో భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ ఎఓ శివనాగప్రసాద్ తెలిపారు. ఈ వర్షాల వలన రైతులు సాగుచేసిన మిర్చి, మినుము, శనగ, మొక్కజొన్న పంటల పొలాల్లో ఎక్కువ నీరు నిల్చే ప్రమాదం ఉంది. కావున నీటిని బయటకు పంపేలా పొలాల గట్లుకు తెగ్గొట్టాలని తెలిపారు. రైతులు వర్షాల నుండి అప్రమత్తంగా ఉండి పంటలను కాపాడుకోవాలన్నారు. వర్షం తగ్గిన తర్వాత కోతకు వచ్చిన పంటలను కోయాలన్నారు. కోసిన పంటను ప్లాస్టిక్ పట్టలతో పూర్తిగా కప్పివేయాలన్నారు. వరినాట్లు వేయదలచిన రైతులు వారి నారు మళ్ళ నుండి నీటిని బయటకు పంపాలన్నారు. నేరుగా విత్తితే వరి డ్రమ్‌సేవ్‌తో కొంతకాలం వేచి ఉండాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత పంట వడిలిపోకుండా ఉండేందుకు పొటాషియం నైట్రేట్ ఒక కేజీ కానీ లేదా యూరియా 2కేజీలు చల్లాలన్నారు .కాండం కుళ్ళు వేరు కుళ్ళుకు 3గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్‌ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించి పంటలను కాపాడుకోవాలన్నారు.

## ఓటు నమోదుకు అవకాశం



**వింజమూరు, డిసెంబర్2, ప్రభాతవార్త** : ఓటరు జాబితా సంక్షిప్త సవరణ 2024లో భాగంగా అక్టోబర్ 22న జిలా పాలనాధికారి హరినారాయణన్ ముసాయిదా జాబితాను విడుదల చేశారు. ఈనెల 9వ తేదీ వరకు ఓ టు నమోదు , మార్పులు, చేర్పులు, బదిలీలు, తొలగింపులకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు మండలంలోని 44 బూత్‌ల్లో ప్రత్యేక క్యాంప్‌లు నిర్వహించి బిఎల్‌ఒల పర్యవేక్షణలో దరఖాస్తులను స్వీకరి స్తారని తహసిల్దార్ తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రత్యేక ఓటరు దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో బిఎల్‌ఒలు నారాయణ, లక్ష్మీప్రసన్న , రమాదేవి , హజరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులు తుఫాన్ దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలి

**వింజమూరు, డిసెంబర్2, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రానున్న రెండు మూడు రోజులు ఓ మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందునవిద్యుత్ వినియోగదారులు తగు జాగ్రత్తలు పాటించాలని ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు తెలిపారు. విద్యుత్ సరఫరా అయ్యే స్థంభాలను ముట్టుకోరాదన్నారు. రైతులు విద్యుత్ మోటర్లు, స్టార్టర్లు వినియోగం పట్ల జాగ్రత్తలు వహించాలన్నారు. ఎక్కడైనాస్థంభాలు పడిపోవడం , విద్యుత్ వైర్లు తెగిపోవడం అంతరాయం కలిగే ప్రమాదం ఉందన్నారు. వేలాడే ఇనుపతీగలను, ఇనుప విద్యుత్ స్థంభాలను ముట్టుకోరాదన్నారు. ఇంటి సమీపంలోని విద్యుత్ లైన్ వెళ్ళే ప్రాంతాల్లో విద్యుత్ తీగలు తగిలే చెట్లను ముందుగా కొట్టి జాగ్రత్త వహించాలన్నారు. ఇంట్లోని స్విచ్‌లు తదితరాలను తడిచేతులతో తాకరాదన్నారు. విద్యుత్ సమస్యలుంటే లైన్ ఇన్స్ పెక్టర్ , లైన్‌మెన్, సబ్‌స్టేషన్ దృష్టికి సమాచారం ఇవ్వాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1912కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు

## బోగోలులో తుఫాన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**బిట్రగుంట, డిసెంబరు 2 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండగా మారి తుఫాన్‌గా ఏర్పడుతుండటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బోగోలులో తుఫాన్ కంట్రోల్ రూమ్‌ని ఏర్పాటు చేసినట్లు మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ చెప్పారు. భారీ వర్షాలు అధికమైతే వచ్చే విపత్తులపై ముందు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులను అప్రమత్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## వీర్నకల్లులో అయ్యప్పస్వామి మహా అంబలం పూజ



**కలిగిరి, డిశంబర్ 2, ప్రభాత వార్త:**కలిగిరిమండలం వీర్నకొల్లుగ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి మహాఅం బలం పూజ జరిగింది. గ్రామంలోని కొందరు స్వాములుమాలలు వేసుకొని దీక్షలు తీసుకున్నారు. 41రోజులు పూర్తి కావస్తున్న స యంలో స్వాములు శబరి మలైకు బయ లుదేరే ఏర్పాట్లలో నిమగ్నమై నా రు. ఈక్రమంలో గ్రామం లో పూజలు పెట్టు కొని బయలు దేరుదామనే సమయంలో గ్రామస్తులందరూ కలసి గ్రామంలో అ య్యప్ప మహాఅంబలం పూజనిర్వహిం చారు. ఈకార్యక్రమానికి కలిగిరి, వింజమూరు, జలదంకి మండ లాలనుండి స్వా ములు అధికంగా పూజల్లో పాల్గొన్నారు.

## ఉదయగిరి విద్యుత్ స్టేషన్‌ను ముట్టడించిన బిజెపి శ్రేణులు



**ఉదయగిరి, డిసెంబర్ 2, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని విద్యుత్ సబ్‌స్టే షన్‌ను బిజెపి మండల కన్వీనర్ నెల్లూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బిజెపి పార్టీశ్రేణు లు ముట్టడించారు. ఈ సందర్భంగా విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించిన బిజె పి నాయకులు నెల్లూరు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మద్యత రగతి ప్రజల నడ్డి విరిచే విధంగా అధికశాతం విద్యుత్ బిల్లులను వసూలు చేస్తుందని ఇప్పటికి నాలుగుసార్లు విద్యుత్ చార్జీలు పెంచిన జగన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని యద్దేవా చేశారు. వెంటనే పెంచిన విద్యుత్ బకాయిల చార్జీలను తగ్గించకపోతే బిజెపి పార్టీ తరుపున నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం ఉదయగిరి విద్యుత్ ఏఈకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**సైదాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త** తుఫాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆదేశాల మేరకు మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు ఆయా పంచాయతీ పరిధిలోని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తుఫాను వల్ల కురిసే భారీ వర్షాలకు పారిశుధ్యంపై జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ముఖ్యంగా కురిసే వర్షాలకు దోమలు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయతీలో ఈనెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఇతర అధికారులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామంలో ఉన్న శానిటేషన్ సమస్యలను ప్రజలు తదితర సమస్యలపై మండల స్థాయిలో ఏర్పాటు చేసిన ఫోన్ నెంబరు 9494754554కు తెలియజేసినట్లయితే సంబంధిత సమస్యలను రికార్డు చేసుకుని తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## గిరిజన కాలనీలో ఆదార్ విశిష్టతపై అవగాహన



**జలదంకి, డిశంబర్2, ప్రభాత వార్త:** గిరిజనులందరు ఆదార్ నమోదు చేసుకొని గిరిజన సంక్షేమ పదకాలను విని యోగించుకొని అభివృద్ది ఎదంలో పయనించాలని లోకదాలత్ సభ్యుడు ఎం మాలకొండారెడ్డి పిలుపుని చ్చారు. శనివారం జలదంకి మండలం అన్నవరం కాలనీలో గిరిజన జాగృతివేదిక రాష్ట్రకమిటి ఉపాద్యక్షుడు జయంపు కనకయ్య అద్యక్షతన ఈక్యాంపు చేపట్టారు. ఐటిడిఎ వారి సహకారంతో గత కొంతకాలంగ ఆదార్ నమోదు ప్రక్రియను చేపడుతున్నారు. దీనికి ముఖ్యఅతిదిగ విచ్చేసిన మాలకొండారెడ్డి మాట్లాడుతు తరత రాలుగ అభివృద్దికి ఆమడ దూరంలో జీవిస్తున్న గిరిపుత్రులు ప్రతివక్కరు ప్రభుత్వ కల్పించిన అవకాశంతో కార్డులు పొంది సంక్షేమఫలాలు అందుకొని సాంఘికంగ, ఆర్దికంగ సామాజికంగ ఎదగాలని కోరారు. స్దానిక ప్రాదమిక పాఠశాల ఉపాద్యాయులు శ్రీదేవి, మాజీ ఎం.పి.టి.సి తలపల గోపి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పంటనష్టపోకుండా జాగ్రత్త వహించండి

**జలదంకి, డిశంబర్2, ప్రభాతవార్త:**తుఫాను కారణంగ బారీ వర్షాలు కురిసే అవకాశం వున్నందున మండలంలోని రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయాదికారిణి శైలజ సూచించారు. ఈనెల 3,4,5 తేదీలలోవిస్తారంగ వానలు పడతాయని వాతావరణశాఖ ప్రకటిస్తుందని కావున కర్షకులు తమ పొలాలలో సాగులోవున్న వరి, శనగ, పొగాకు, మినుము ,మిరప పైర్లు దెబ్బతినే అవకాశం వున్నందున జాగ్రత్తలు పాటించాలని కోరారు. పంటలు నీటమునగకుండ గట్టు తెగకొట్టి వర్షపునీరు బయటకు పోయేవిదంగ చూసుకోవాలని అన్నారు. కావున అప్రమత్తంగ వుండాలని విజ్ఞప్తిచేశారు.

## గుంతల రోడ్లతో గుల్లవుతున్న వాహనాలు



**కలిగిరి, డిశంబర్02, ప్రభాతవార్త:**వానలు రాకమందే రోడ్డు గుంతలు పడి బావులను తల పిస్తు న్నాయి. దీనితో కలిగిరి ,కొండాపురం నర కానికి నకుళ్ళ అనే చందంగా తయారైంది. ఈ రదారిన ప్రతి రోజూ వందలాది వహనాలు, అటోలు, ద్విచక్రవాహనాలు ప్రతినిత్యం తిరుగు తుంటాయి. రాత్రివేళ్లల్లో ఈరహదారిపై తెలి యని వాహనదారులు వచ్చినారంటే ప్రమాదాలు బారిన పడక తప్పదం లేదు. ఇదంతా తెలి సినా సంబంది తఅదికారులు ఇటువైపు కన్నె త్తైనా చూడడంలేదు. దీనితో ఇప్పటికే ఈరహ దారి దుస్తితిపై అనేక సార్లు అది కారులు దృష్టికి తీసుకెళ్లినా వారికి చీమ కుట్టినట్లైనా లేదని వాహదారులు వాపోతున్నారు. గతంలో ఆశాఖ అధికారులు ఎక్కడైనా రోడ్డు గుంతులు పడినా ప్రజలు ఇబ్బందులు పదు తున్నా యుద్ధప్రాదిపదికన అక్కడికి వెళ్లి తాత్కలిక మరమ్మతులైనా చేసేవారని ఇప్పుఅసలు ఈ శాఖకుఅదికారులు ఉన్నారా?అనే అనుమానాలు కలుగుయానికి వాహనదారులు వాపోతున్నారు ఏదైనా పెద్దప్రామాదం జరిగితప్పుఅదికారులు స్పందించరా అంటూ వాహనదారులు అదికారులను ప్రశ్నిసు ప్తున్నారు. ఇప్పటికైనా అదికారులు ఈరహదా రిని యుద్దప్రాదిపదిక రిపేరుపనులు మొదులుపట్టాలని కలిగిరి, కొండాపురం మండలాలప్రజలు కోరుతు న్నారు.

## టీడీపీ సభ్యులందరూ అందుబాటులో ఉండాలి

**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** మిచౌంగ్ తుఫానుతో 3, 4, 5 తారీఖుల్లో భారత వాతావరణ శాఖ నెల్లూరు జిల్లాకు ఇచ్చిన హెచ్చరిక నేపథ్యంలో, నెల్లూరు రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, డివిజన్ అధ్యక్షుడు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో సూచించారు. నియోజకవర్గంలోని గ్రామాలు, డివిజన్లలో తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఏర్పడిదే మీరందరూ అందుబాటులో ఉండి, సహాయక చర్యల్లో ముమ్మరంగా పాల్గొనాలని శ్రీధర్‌రెడ్డి కోరారు.

## తుఫాన్ వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**చేజర్ల, డిసెంబర్2, ప్రభాతవార్త** : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర తుఫాన్‌గా మారడం వలన భారీ నుంచి అతి భారీవర్షాలు, గాలులు వీచే ప్రమాదం ఉండ దంతో మండలంలో ఉన్న ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ పి.కృష్ణతెలిపారు. ఈసందర్భంగా శనివారం తహసిల్దార్ కార్యాలయంలో తుఫాన్‌పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసంద ర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తుఫాన్ ప్రభావం మూడు రోజుల పాటు ఉంటుందని పెన్నానది పరివాహ గ్రామాల ప్రజలు మిగిలిన గ్రామాల ప్రజలు అందరూ అర్పమత్తంగా ఉండాలన్నారు. అలాగే గ్రామ రెవెన్యూ అధికారులు , విఆర్ఎలు ఆయా గ్రామాల్లో ప్రజలతో ఉండాలన్నారు. భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో ఉరుములు, పిడుగులు పడే ప్రమాదం ఉండడం వలన వర్షాలు పడేటప్పుడు ప్రజలు బయట తిరగడం మంచిది కాదన్నారు. కాగా తుఫాన్ వలన సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండడం వలన అన్ని గ్రామాల్లో పంచాయతీ అధికారులు పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ కరిముల్లా తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కడైనా అత్యవసర పరిస్థితులు ఎదురయితే తహసిల్దార్ కార్యాలయానికి సమాచారం ఇవ్వాలన్నారు. ఎటువంటి విపత్కర పరిస్థితులైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

## సాఫియా పుట్టిన రోజుకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ

**కావలి రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ షేక్ బాబుల్, రమీజాల కుమార్తె షేక్ సాఫియా పుట్టిన రోజు సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కావలి పట్టణంలోని యాచకులకు ఎగ్ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడారు. దాతలు షేక్ బాబుల్, రమీజాల ఇద్దరు కుమార్తెల పుట్టిన రోజులకు మా సంస్థ ద్వారా నిరుపేదల ఆకలి తీరుస్తున్నారన్నారు. ఈ రోజు వారి చిన్న కుమార్తె పుట్టిన రోజు సందర్భంగా ఎటువంటి ఆడంబరాలకు వెళ్లకుండా యాచకుల ఆకలి తీర్చడం సంతోషంగా వుందని తెలిపారు. సాఫియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## పురాతన స్మశాన అభివృద్ధికి నిధులు ఇవ్వండి



**ఉదయగిరి, డిసెంబర్2, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ముస్లిం మైనార్టీ వక్స్‌బోర్డు అధ్యక్షులు షేక్.యస్దాని, వైస్ ప్రెసిడెంట్ ముర్తుజా తదితరుల ఆధ్వర్యంలో జిల్లా వక్స్‌బోర్డు కార్యాలయ సభ్యునికివినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి పట్టణంలోని గండిపాలెం రోడ్డులో గల ముస్లింలకు సంబంధించిన 500సంవ త్సరాల స్మశానం ఉందని కానీ పిచ్చిచె ట్లు,అ సాంఘీక కార్యకలాపాలతో పవిత్రమైన స్మశానం చాలా ఇబ్బందికరంగా ఉందని రాష్ట్ర వక్స్‌బోర్డు కమిటీ సభ్యులు స్పందించి తగి ననిధులు మం జూరు చేసి స్మశానం యొక్క బాగోగులు అభివృద్ధి చేసినట్లయితే ఉదయగిరి ముస్లిం మైనారిటీ సభ్యులు, కుటుంబాలు జీవితాంతం రుణపడిఉంటామని తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి, రాజకీయ నాయకుల దృష్టికి తీసుకుని వెళ్లినా ఫలితం సూన్యమని తెలిపారు. కానీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త రాజగోపాల్‌రెడ్డి స్పందించి సహాయం చేస్తానని ముందుకు రావడం, వక్స్‌బోర్డు సభ్యులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్పంచ్, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పశుపక్షాదుల పట్ల ప్రేమతో ఉండాలి

**కలువాయి డిసెంబర్ 2 ప్రభాతవార్త** పశుపక్షాదులతో ,నోరులేని మూగ జీవాల పట్ల కఠినంగా వ్యవహారించకుండా మానవతా దృక్పదంతో ప్రేమగా వ్యవహారించాలని మాజీ ఎంఎల్‌సి ,వైసిపి సీనియర్‌నాయకులు మాదాసు గంగాధరం అన్నారు. శనివారం కుల్లూరు గ్రామంలో కొలువై వున్న శ్రీదేవి, భూదేవి సమేత అచ్యుతస్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనం తరం గ్రామదేవత పోలేరమ్మ తల్లి అంకాళమ్మ తల్లి, గంగమ్మ తల్లి అమ్మవార్లను దర్శించుకొని మా దాసు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పోలేరమ్మ ఆలయంలో నూతనంగా జరుగుతున్న నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న మూగ జీవాల పట్ల ప్రేమగా వ్యవహారిస్తా వారికి ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MOHAMAD SALMA W/o Mohammed Shabber Ali R/o 1-210, Ibrahimpeta, Viswanadharao peta, Bogole Bitragunta, Nellore Dist-524142 (A.P) Changed my name to MOHAMMED SALEEMA BEGUM. (Ro.No.38150)

★ I, MOHAMAD SHABBIR ALI S/O MOHAMMED HASAN ALI R/O 1-210, Ibrahimpeta, Viswanadharao peta, Bogole Bitragunta, Nellore Dist-524142 (A.P) Changed my name to MOHAMMED SHABBER ALI. Ro.No.38046)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## పేదల ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం



**కావలి, డిసెంబరు 2 ప్రభాతవార్త** ప్రతి పేద వారికి మంచి జరగాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఇది పేదల ప్రభుత్వమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణంలోని 5వ వార్డు పాతవూరులో శనివారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొని లబ్దిదారులకు అందజేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేసి ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేయాలని కోరారు. వార్డు వైసిపి ఇన్‌చార్జ్ జనిగర్ల మహేంద్ర యాదవ్ ఆధ్వర్యంలో మేళతాళాలతో, భారీ గజమాలలతో, పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకి భారీ స్వాగతం పలికారు. వార్డులోని ప్రతి ఇంటి వద్ద మహిళలు హారతులు పట్టారు. ప్రజలు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. తాను పుట్టిన పాతవూరు మరిచేదేలేదన్నారు. రాజకీయంగా గెలుపోటములు నిర్ణయించేది పాతవూరు అన్నారు. అటువంటి పాతవూరులో తనకు ఘనస్వాగతం పలకడం ఎంతో సంతోషంగా వుందన్నారు. పాతవూరు అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. రానున్న రోజుల్లో కూడా పాతవూరుని ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గంలో ఎన్నడూ లేని మెజార్టీ వస్తుందన్నారు. గత టిడిపి పాలనకు, ప్రస్తుత వైసిపి పాలనకు తేడాను ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. ఉదాహరణకు సచివాలయాలు, ఆర్‌బికె సెంటర్స్, స్కూల్స్ అని తెలిపారు. గతంలో 14 సంవత్సరాలు పాలించిన నారా చంద్రబాబునాయుడు ఎటువంటి అభివృద్ధి చేయకుండా సియం జగన్మోహన్‌రెడ్డి చూస్తుంటే ఆయనకు మంచిపేరు రానీయకుండా టిడిపి నాయకులు ఎన్నో అవరోధాలు కల్పిస్తున్నారని తెలిపారు. కావలి కనకపట్నం కావాలంటే ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరలా ఆశీర్వదించాలని కోరారు. నెల్లూరు ఎంపిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కావలి ఎమ్మెల్యేకు నన్ను గెలిపించాలని తెలిపారు. జనిగర్ల మహేంద్ర యాదవ్ మాట్లాడుతూ కావలి పాతవూరును అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పాతవూరు అంటే ఆయనకు ఎంతో అభిమానమని తెలిపారు. పాతవూరులో అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పూర్తి చేసిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని ఆయన అభిమానం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, పొనుగోటి అనూరాధ, మండలి కృష్ణారావు, గంధం ప్రసన్నాంజనేయులు, కనపర్తి రాజశేఖర్, కుందుర్తి కామయ్య, కాటా శ్రీనివాసులురెడ్డి, నాగాచారి, షేక్ నాయబ్ రసూల్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ పాటించాలి




**మర్రిపాడు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** : మర్రిపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పరిమి నాగమణి ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని శనివారం మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులునాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సచివాలయం ప్రతి పంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పాటించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. సక్రమంగా పనిచే యని చేతిపంపు బోర్లను వెంటనే రిపేర్లు చేయించాలన్నారు. తుఫాన్ సందర్భంగా చెరువులున్న గ్రామాల్లో అధికారులు అధికారులు చెరువు కట్టలు తెగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి సచివాలయం ప్రతి పంచాయతీ పరిధిలో ఉన్న సమస్యలను సర్పంచ్‌ల ద్వారా ఎంపిటిసిల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎంపిడిఓ పరిమి నాగమణి మాట్లాడుతూ ప్రతి సచివాలయం పంచాయతీ పరిధిలో పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులు ఏమైనా చేయాల్సి ఉంటే వాటిని తీర్మానాలు చేసి పంపాలన్నారు. అన్ని డిపార్ట్‌మెంట్‌లు వారీగా అధికారుల ద్వారా చేసిన అభివృద్ధి పనులు, ఉన్న సమ స్యలను సర్పంచ్‌లకు, ఎంపిటిసి సభ్యులకు వివరించారు. తహసిల్దార్ ఆనందరావ్ మాట్లాడుతూ చుక్కల భూముల సమస్యలు కూడా పరిష్కారమవుతాయన్నారు. ఈనాం భూముల సమస్యలు కూడా పరిష్కామ వుతాయన్నారు. 20సంవత్సరాల క్రితం ఇచ్చిన అసైన్‌మెంట్ పట్టాల వివరాలు కూడా గుర్తించి వారికి సర్వ హక్కులు కల్పిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు, సరపంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రైతులు సహకరించాలి



**కోవూరు డిసెంబర్ 2 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా వర్షాలు విఫరీతంగా కురుస్తాయని దీని దృష్టిలోపెట్టుకొని రైతులు ఈ మూడు రోజుల పాటు నార్లు పోసుకోవడం, నాట్లు వేయడం వాయిదా వేసుకోవాలని సహాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న రైతు భరోసా కేంద్రంలో శనివారం మండలంలోని అన్ని ఆర్‌బికె కేంద్రాలలో వ్యవసాయ సహాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు అన్ని ఆర్‌బికెలలో రైతులకు కావలసిన ఎరువులు ఉన్నాయని దీనికి సంబందించి రైతులు ఇండింట్ పెట్టుకోవాలని అన్నారు. అదే విధంగా వ్యవసాయ సహాయకులు ఈక్రాప్, ఈకెవైసి నమోదు కార్యక్రమాన్ని నమోదు వేగవంతం చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి పలు సూచనలు చూశారు.

## కన్వీనర్ అంటే బాధ్యత



**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** బూత్ కన్వీనర్ అంటే అది పదవి కాదని, అదొక బాధ్యతని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పేర్కొన్నారు. శనివారం చింతారెడ్డి పాలెంలో ఉన్న నారాయణ మెడికల్ కళాశాల ప్రాంగణంలోని నారాయణ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ, అబ్దుల్‌అజీజ్, నగర నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లాలు 42, 43వ డివిజను నేతలు, కన్వీనర్లు, బీఎల్‌ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ, అజీజ్ మాట్లాడుతూ వెరిఫికేషన్ పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఒకటికి పదిసార్లు ఓటర్లను వ్యక్తిగతంగా కలవడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఓటర్‌తో వ్యక్తిగత సంబంధాలు ఉంటేనే అత్యధిక ఓట్లు సాధించగలమన్నారు. స్థానిక సమస్యలు తెలుసుకుని సమస్యలను బట్టి పరిష్కారాలు వెతకాలని వారు సూచించారు. ఓటర్‌లు వ్యక్తిగతంగా నష్టపోయిన సమస్యల గురించి వారితో చర్చించాలన్నారు. మనం ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మాజీ కార్పొరేటర్ షేక్ జలీల్, నారాయణ కళాశాలల సిఈఓ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి జాఫర్‌షరీఫ్, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి జాఫర్‌మొహిద్దీన్, కాలేషా, బూత్ కన్వీనర్లు, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

## విద్యుత్ వాహకాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** తుపాన్ వలన వర్షాలు, గాలులు వల్ల రైతుకు సంబందించిన కొందరు మోటార్లు మునిగి ఉంటాయి మరియు స్టార్టర్స్ మునిగి ఉంటాయి రైతులు వాటిని ముట్టుకోవద్దని ట్రాన్స్‌కో ఏడి శ్రీనివాసులు సూచించారు. సర్వీసెస్ వైర్స్ డామేజి అవుతాయి, స్తంబాలు పడిపోవచ్చు, వైర్స్ తెగిపోవచ్చు అటువంటి వాటిని పట్టుకోవద్దని అన్నారు. ఆక్వారైతులు ఏరియేటర్స్‌ను ముట్టుకోరాదని హెచ్చరించారు. ఇంటికి సంబంధించి సర్వీస్ వైర్లని, వాటితో వేలాడే ఇనుప తీగలను, కరెంట్ స్తంబాలను లైన్స్ మీద చెట్టు కొమ్మలు పడిన కానీ ముట్టుకోవద్దని చెప్పారు. తడిచేతులతో ఇంట్లో తడి చేతులతో స్విచ్ బోర్డులు ముట్టుకోవద్దని అన్నారు. ఏదైనా విద్యుత్ సమస్య ఉంటే తీగలు తెలివున్నా, పోల్స్ పడిపోయినా వెంటనే లోకల్‌లైన్‌మెన్‌కి, లేదా ఏఇకి, లేదా 1912కి పోన్ చేయాలని ఆయన కోరారు.

## కృష్ణచైతన్య మెగా జాబ్‌ఫెయిర్ 2023కి విశేష స్పందన



**నెల్లూరు, డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ లో శనివారం ఆ కళాశాల, సెయిల్ పౌండేషన్ లోక్ భర్తీ ఎడ్యుకుషన్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ ఫెయిర్ 2023 కి అభ్యర్థుల నుండి విశేష స్పందన లభించింది. సుమారు 12 ఐటి, ఫర్మాశీ, కాంపెనీలు సుమారు 500మంది ఉద్యోగాలకు ఎంపికలు నిర్వహించగా 200మందికి పైగా అభ్యర్థులు వివిధ దశల్లో ఎంపికల్లో పాల్గొని ఉద్యోగాలను ఎంపికైయ్యారు. వీరికి కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు ఆర్‌వి.కృష్ణారెడ్డి, పి.రాణా ప్రమోద్‌రెడ్డిలు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లాలోని నిరుద్యోగులకు ఉపకరమైన ఉద్యోగమేళాలను తమవిద్యాసంస్థల్లో నిర్వహించటం ఇంత మందిరి ఉద్యోగ అవకాశాలు కల్పిచేందుకు పాటుపడటం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుతం ఎపికైన వారితోపాటూ మరికొంతమంది ని ఐటికంపెనీలో ఫైనల్ లిస్తు ద్వారా ఎంపిక చేయనున్నారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వీలైనంత త్వరగా వెళ్లి ఉద్యోగాల్లో చేరాలని కోరారు. అలాగే మారుమూల ప్రాంతాల్లోని గ్రామాల్లో విద్యార్థులు కూడా ఈ జాబ్‌మేళాలో పల్గొనటం సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలను మరిన్ని నిర్వహించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపికైన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్స్ యూ.మల్లికార్జునయ్య, టి.జ్యోతి, ప్రిన్సిపాల్ ఎం.ప్రసాద్, డి.భానుచంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంద్రా, ఓటరునమోదుపై అవగాహన సదస్సులు




**నెల్లూరు, డిసెంబరు2 ప్రభాతవార్త-విద్య** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమెదు కావాలని జిల్లా నోడల్ అధికారి, ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆడుదాం ఆంధ్రా, ఓటరు నమోదు కార్యమాలపై శనివారం డికెడబ్ల్యూ, రావూస్, కృష్ణచైతన్య డిగ్రీ కలాశాల్లో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిని యవతీ యువకులు అందరూ విదిగా ఓటర్లుగా నమోదు కావాలని తద్వారా వారి ఓట్టు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు చేదుతున్న ఆడుదాం ఆంధ్రా క్రీడోత్సవాల్లో అందరూ పాల్గొన్నాలన్నారు. ఇప్పటికే క్రీడా రిజిస్ట్రేషన్స్ ప్రక్రియ ప్రారంభమైందని, క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల్‌బ్యాడ్మింటన్, అంశాల్లో ఈనెల15నుండి పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో పోటీల్లో విజేతలైన వారికి బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని క్రీడాకారులు అందరూ తప్పక రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణచైతన్య కళాశాల డీన్ రామాంజనేయులురెడ్డి, రావూస్ కళాశాల సిఈఓ ఎస్.శివారెడ్డి, ప్రిన్సిపాల్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

**4న విద్యానంస్థలకు సెలవు :** ఈనెల 4వ తేదీన తుఫాను, అతిభారీ వర్షాలు పడనున్న నేపద్యంలో జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఉత్తర్వుల మేరకు జిల్లాలోని అన్నీ ప్రభుత్వ, ప్రయివేట్ జూనియర్ కళాశాలలకు సెలవుగా ప్రకటించటం జరిగిందని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ఆదూరు శ్రీనివాసులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అత్యవసరం అయితే తప్ప ఇంట్లోనుండి ఎవ్వరు బయటకి రాకపోవటం మంచిదని పేర్కొన్నారు.

**ఈనెల 5 వరకు ఫీజులు చెల్లించవచ్చు:** 2024 ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లోపాల్గొనదలచిన విద్యార్థులు వారి పరీక్షా ఫీజులను ఈనెల 5వ తేదీ రవకు చెల్లింవచ్చని ఆర్‌ఐఓ శ్రీనివాసులు తెలిపారు. ఫీజు చెల్లించని విద్యార్థుల సౌకర్యార్థం ఎటువంటి అపరాద రుసుము లేకుండా ప్రభుత్వం ఫీజులు చెల్లించేందుకు మరో ఐదు రోజుల సమయాన్ని ఇచ్చిదన్నారు. దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నన్ను ఆశీర్వదించి, గెలిపించండి



**నెల్లూరు నవంబర్ 2, ప్రభాతవార్త-వైద్యం** రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి, సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించడని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కోరారు. శనివారం రూరల్ నియోజకవర్గంలోని హరనాథపురం నుంచి లక్షమంది మాటామంతి కార్యక్రమాన్ని శ్రీధర్‌రెడ్డి ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవరి నోట విన్నా పార్టీలతో సంబంధం లేదు, మా ఓటు మీకే వేస్తామని ప్రజలు చెపుతుండడంతో ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు.

## మంత్రికి ఘనస్వాగతం



**ముత్తుకూరు, డిసెంబర్ 2, ప్రభాతవార్త** మండలంలోని పంటపాలెం పంచాయతీలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంబోత్సవాలకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి స్థానిక సర్పంచ్ ఆలపాక సీనయ్య శాలువాతో మంత్రిని సత్కరించారు. అనంతరం వినాయకుని గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ వెంట మాదినేని ప్రభాకర్‌నాయుడు, ఉప సర్పంచ్ కిన్నెలపూడి బ్రహ్మానందం, దువ్వూరు సురేష్‌రెడ్డి, రవీంధర్‌రెడ్డి, ఆలపాక ప్రసాద్, పోలూరు లెనిన్, శ్రీనివాసులు, పట్టపు సీనయ్య, కుడు ముల మహేష్, వెంకటరమణయ్య, కత్తి పద్మ, వెంకటరమణమ్మ, ఎంపులూరు వెంకటరమణయ్య కలిసి మంత్రిని సత్కరించారు.

## ప్రెస్‌క్లబ్‌ను పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబర్ 2, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని కలెక్టర్ కా ర్యాలయం ఎదుట ఉన్న మున్సి పల్ మహబూబ్ ఖాన్ పార్కులో ఏపియూడబ్ల్యూజె భవన్ ప్రెస్‌క్లబ్ పేరుతో నిర్వహిస్తున్న ప్రెస్‌క్లబ్‌ను శనివారం సాయంత్రం కార్పొరేషన్ కమిషనర్ వికాస్‌మర్మత్ పరిశీ లించారు. భవనం కూలేదశలో ఉందని వినతిమేరకు ఆయను భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన ఆ భవనంకు సంబంధించిన అన్ని విషయాలు స్పష్టంగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏపిజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదంశెట్టి శేఖర్‌బాబు కమిషనర్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు. ఈ ప్రెస్‌క్లబ్ భవనం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆస్తి ఆని, నేటికి కార్పొరేషనే కరెంటు బిల్లులు చెల్లిస్తుందని, అక్కడ జరిగే ప్రెస్‌మీట్‌లో పాల్గొనే జర్నలిస్టు మిత్రులపై, అన్యాయం జరిగిందని గోడు చెప్పుకునేందుకు ప్రెస్‌మీట్ పెట్టే వారిపై స్లాబుపెచ్చులు ఊడిపడుతున్నాయని, ప్రాణాలు పోయే అవకాశం ఉందని, వెంటనే పురాతన భవనాన్ని కూలగొట్టి ఆ స్థానంలో నూతన ప్రెస్‌క్లబ్ భవనాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట ఇంజనీరింగ్ విభాగం ఈఈ చంద్రయ్య, పిఆర్‌ఓ కృష్ణారావులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వం అందరికి సామాజిక న్యాయం



**కలువాయి డిసెంబర్ 2 ప్రభాతవార్త** రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం జరిగే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం అన్నారు. మండలంలోని కుల్లూరు గ్రామానికి వచ్చిన ఆయన శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతు రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కుల, మత తారతమ్యాలు లేకుండా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కర్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జగన్ నిష్పక్షపాతంగా ప్రభుత్వం నడుపుతున్నారని మాదాసు తెలిపారు. ప్రతిపక్షాలకు ప్రభుత్వంపై అభూత కల్పనలు ఉండడం సహజమే కాని విమర్శలు చేసేటప్పుడు సృజనాత్మకంగా చేయాలని గత ప్రభుత్వాలతో పోలిస్తే జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాల అందరికి న్యాయం జరిగే ప్రక్రియ అమలులో ఉందని అన్నారు. అదే విధంగా నాడు, నేడు ఆరోగ్య సురక్ష లాంటి ఎన్నో పథకాలు ద్వారా ప్రత్యేకంగా విద్యావైద్యంతో ఊహకందని మార్పులతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. పెత్తందారి వ్యవస్థకు స్వస్తి చెప్పి లబ్ధిదారులకు నేరుగా లబ్ధి చేకూరే విధంగా అమలు జరుగుతుందని అన్నారు. మంచిని చూసి ప్రతిఒక్కరు ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో పేదవాళ్ల జీవితాలలో వెలుగులు నింపాలని జగన్‌మోహన్‌రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు. ఎవ్వరు ఎన్ని సంఘటనలు చేసినా ఎందరు కలిసినా రాబోవు ఎన్నికలలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా గాజుల బలిజ, బిసి సామాజిక వర్గానికి చెందిన వారిగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదనను దృష్టిలో ఉంచుకొని గాజుల బలిజ కులాలాను బిసిలో చేరే విధంగా వారిని రాజకీయంగా బలోపేతం అయ్యేందుకు అన్ని విధాలా సహకారం అందించాలని జగన్‌మోహన్‌రెడ్డిని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల్లూరు సర్పంచ్ కొండయ్య, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు, పోతల సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం ర్యాలీ




**బుచ్చి డిసెంబర్ 2 ప్రభాతవార్త** కాలుష్యం వల్ల మానవ మనుగడకే ముప్పు ప్రమాదం ఉందని పలు అవార్డుల గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య సూచించారు. నారాయణపురంలో ( దక్షణమిట్ట) పాఠశాలలో శనివారం నిర్వహించిన జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవ ర్యాలీలో ఆయన మాట్లాడుతు భారతదేశంలో డిసెంబర్ 1984లో బోపాల్‌గ్యాస్ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి జ్ఞాపకార్థం ఈ దినాన్ని జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని అన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పొదుపు గ్రూప్‌సభ్యులు, పేరెంట్స్ కమీటి సభ్యులు, టీచర్ కల్పన, గోవర్ధన్, రామారావు, వెంకయ్య, అంగన్‌వాడీ వర్కర్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఎపి పోలీస్ అండ్ గ్రీవెన్స్ విజిలెన్స్ డైరెక్టర్‌గా సన్నిబోయిన నారాయణ



**కావలి రూరల్, డిసెంబరు 2 ప్రభాతవార్త** ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ అండ్ గ్రీవెన్స్ డైరెక్టర్‌గా కావలి పట్టణానికి చెందిన సన్నిబోయిన నారాయణను నియమించారు. శనివారం నారాయణను ఆంధ్రప్రదేశ్, తెలంగాణా హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుర్రా సూర్యనారాయణ యాదవ్, నెల్లూరు జిల్లా హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షులు బొద్దికూరి పిచ్చయ్య, మురళిలు కలిసి నియామక పత్రాన్ని అందజేసి దుశ్శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సన్నిబోయిన నారాయణ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై న్యాయం కావాలని కోరుకునే బాధితులు ఫిర్యాదు చేస్తే ఉన్నతాధికారులకు తెలియజేసి న్యాయం జరిగిలే చూస్తానని తెలిపారు. ఈ సంస్థ దేశంలో అనేక మంది బాధితులకు అండగా వుందని తెలిపారు. రానున్న రోజుల్లో తాను కూడా ఎంతో బాధ్యతాయుతంగా శక్తి మేర పని చేసి న్యాయం కోరుకునే బాధితులకు అండగా వుంటానని తెలిపారు. నన్ను డైరెక్టర్‌గా నియమించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని చెప్పారు.

## అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకోండి



**సైదాపురం, డిసెంబర్ 2, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని ప్రభుత్వ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ తవ్వకాలు నిర్వహిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకొని తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని మండల వైసీపీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ తెలిపారు. మండలంలో జరుగుతున్న అక్రమ తెల్లరాయి తవ్వకాలపై మండల వైసీపీ నాయకులు శనివారం తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అనురాధకు పోలీసు స్టేషన్‌లో ఎస్సై చల్లా వాసుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మన్నారపు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మండల పరిధిలోని తిప్పిరెడ్డిపల్లి, పాలూరు, పెరమాళ్ళపాడు గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూముల్లో బయట ప్రాంతాల వారు సుమారు 30 ఇటాచి మిషన్‌లు జేసీబీలను తీసుకొని వచ్చి అక్రమ మైనింగ్ తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గూడూరు, నెల్లూరుకు సంబంధించిన కొంత మంది రౌడీ షీటర్లను తీసుకువచ్చి స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఎవరైనా గ్రామ ప్రజలు అక్రమ మైనింగ్‌ను అడ్డుకుంటే వారిపై కొట్లాటకు వస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంతంలో ఎటువంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా కొంత మంది వ్యక్తులు నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్‌కు సంబంధించిన మిషన్‌లని చెప్పుకుంటూ యధేచ్చగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని, అటువంటి వారిని విచారించి యంత్రాల ఓనర్లపై కేసులు పెట్టి వారి వెనుక ఉన్న వారిని బయట పెట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాస్‌రాజు, సొసైటీ అధ్యక్షులు శివకుమార్, వైసీపీ సీనియర్ నాయకులు నలమారు రామ్‌గోపాల్‌రెడ్డి, కమలపూడి సుబ్బారెడ్డి, సింహ వివేక్‌రెడ్డి, పెంచలయ్య, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.